


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 31 ఆగస్టు 2025 - పేజీలు 8


## కూటమి ప్రభుత్వాన్ని కదిలించిన

# ‘అయ్యా.. యూరియా’’ కథనం

- నేటిదినపత్రిక సూర్య కథనంతో ఉమ్మడి జిల్లాలో నిత్యం తనిఖీలు
- జిల్లాలతో పాటు రాష్ట్రంలో చర్చ.. ఆపై కదిలిన యంత్రాంగం
- మంత్రి సైతం యూరియా పై అప్డేట్ ఇస్తున్న వైనం
- ఎన్డిపి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న రైతాంగం

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :**

రైతు దేశానికి వెన్ను ముఖ లాంటి వాడని అంటుంటారు. కానీ అలాంటి రైతులకు యూరియా కోసం పాట్లు తప్పడం లేదు. పంట పొలాలకు కావాల్సిన ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారు. యూరియా కోసం రైతులు పడుతున్న నిరీక్షణ ను చూసి “నేటిదినపత్రిక సూర్య” ఈ నెల 23 వ తేదీన “అయ్యా.. యూరియా” అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం ఉమ్మడి గుంటూరు జిల్లా తో పాటు రాష్ట్రంలో కూడా కూటమి నాయకులను కదిలించిందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నాటి నుండి నేటి వరకు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో జిల్లాలో కిందిస్థాయి అధికారులు యూరియా పై తనిఖీలు చేపట్టారు. నేటికీ చేపడుతున్నారు కూడా. అలాగే గుంటూరు జిల్లాలో విజులెన్స్ ఎస్పీ ఆదేశాలతో గుంటూరు నగరంతో పాటు చుట్టుపక్కల యూరియా పై సపరేటు డ్రైవ్ నిర్వహించి కేసులు కడుతున్నారు. రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మీటింట్ నిర్వహించి యూరియా ను అందించాలని మంత్రి అచ్చం నాయుడు కు ఆదేశాలు ఇవ్వడం.. సిఎం ఆదేశాలతో మంత్రి కాకినాడ పోర్టు ద్వారా యూరియా ను దిగుమతి చేసుకుని రైతాంగానికి అందించడం శుభ పరిణామమని చెప్పక తప్పదు. శనివారం కూడా నరసరావుపేట కలెక్టర్, ఎస్పీ శ్రీనివాసరావు అధికారులతో కలిసి పలు దుఖానాలలో యూరియా పై తనిఖీలు చేయడంపై రైతులతో పాటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్డిపి లో ప్రచురించిన కదనానికి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.






- అది లభించేది ఒక సీజన్లోనే
- పోషకాలు పుష్కలంగా లభించే కొర్రమీను
- చేప జాతుల్లో రారాజుగా గుర్తింపు
- మంచి నీటి కాలువలో మాత్రమే లభించే చేప

## ఆరోగ్యానికి మేలు..

# కొర్రమీను..!

జలచరాల్లో పుష్కలంగా పోషకాలు ఉన్న చేపల్లో కొర్రమీను మనకు గుర్తుకు వస్తుంది.. పులస చేపలు ఒక్క గోదావరి జిల్లాలో మాత్రమే దొరుకుతాయి. కానీ కొర్రమేను. మాత్రం అన్నిచోట్ల దొరుకుతుంది. చేప జాతి అన్నిటితో పోల్చుకుంటే దీని రేటు ఎక్కువగా ఉంటుంది. దీనికోసం కూడా చేపల ప్రియులు దొరికితే ఎంత రేటు కైనా కొనుగోలు చేయాలని ఎదురు చూస్తూ ఉంటారు. దీని ధర కిలో రూ 500. నుండి రూ.700 పలుకుతుంది. అయినా కొంతమంది ఎగబడి మరి కొనుగోలు చేస్తూ ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో దీనిని బొమ్మ చేప అని పిలుస్తారు. చెరువుల్లో కన్నా పారుదల నీరు ఎక్కువగా ఉన్న కాలువల్లో ఈ చేపలు తరచూ వలలో పడుతూ ఉంటాయి. కొన్నిచోట్ల చేపల పట్టే విషయంలో అనుభవం ఉన్న మత్స్యకారుల గాలాలకు కూడా ఈ చేపలు పడుతూ ఉంటాయి. దీని శాస్త్రీయ నామము చెన్నాస్ట్రియన్ . ఇది ఆక్సిజన్ ను తక్కువగా తీసుకుని నీటిలో పెరిగే బలవర్ధకమైన పోషకాలు ఉన్న చేపగా పలువురు భావిస్తారు.. ఇప్పుడు దీనిని గురించి ఆసక్తికరమైన అంశాలు తెలుసుకుందాం..

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

‘ఆహా ఇలస...ఓహో పులస..’ అంటూ దానికోసం ఎంత ఎదురుచూసినా అది దొరికేది ఈ ఒక్క సీజన్‌లోనే. పైగా అందనంత ధర. కానీ– ఏడాది పొడవునా అందుబాటులో ఉండే రుచికరమైన ఆరోగ్యకరమైన చేపల్లో ముందుగా గుర్తొచ్చేది కొర్రమీను. ఖరీదు కిలో రూ.300–700 ఉంటుంది. దీన్నే బొమ్మె చేప అనీ అంటారు. శాస్త్రీయనామం చన్నా స్ట్రియాటస్‌. ఇది మంచినీటి ఔషధ చేప. ఆక్సిజన్‌ శాతం తక్కువగా ఉన్న నీటిలోనూ పెరిగే సామర్థ్యం దీని సొంతం. చెరువులు, నదులతో పాటు వరి పొలాల్లోనూ పెంచుతారు. మన తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర చేప హోదా అందుకున్న ఒకే ఒక మత్స్యం ఈ కొర్రమట్ట లేదా కొర్రమీను.

ముళ్లు తక్కువగా ఉండే కొర్రమీను నీటిలోనే కాదు, తడి నేలమీదా మూడునాలుగు రోజులు జీవించగలదు. అందుకే కొర్రమీను బతికున్న దశలోనే ఎక్కువగా మార్కెట్లో దొరుకుతుంది. ఇందులో జెయింట్‌, స్ట్రైప్‌డ్‌, స్పాటెడ్‌, మడ్‌... ఇలా నాలుగు ప్రధాన రకాలున్నాయి. తల పాముని పోలి ఉంటుంది కాబట్టి, స్నేక్‌ హెడ్‌ ఫిష్‌ అనీ అంటారు. పులుసు, వేపుడు ఎలా చేసుకున్నా రుచిగా ఉండే ఈ చేపను తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉంటాయి. ఈ చేపల చర్మంలోని ఓ పదార్థం సెరెటోనెర్జిక్‌ అనే గ్రాహక వ్యవస్థను ప్రభావితం చేయడం ద్వారా యాంటీడిప్రెసెంట్‌గా పనిచేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రుచిలోనే కాదు, ఆరోగ్యానికీ ఎంతో మేలు కాబట్టే తెలంగాణ ప్రభుత్వం వీటి పెంపకాన్ని భారీగా చేపట్టింది. కొవ్వు తక్కువ. ఒమెగా–ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లూ అధికం. వంద గ్రా. కొర్రమీనులో 25.2 గ్రా. ప్రొటీన్‌ ఉంటుంది. చికెన్‌లో 18.2, గుడ్డులో 12.8గ్రా. ఉంటుంది. అందుకే హృద్రోగులు, బీపీ, షుగర్‌ రోగులకు ఇది మేలుచేస్తుంది. పొట్టకు సంబంధించిన సమస్యలకు ఈ చేప మంచి ఔషధం. మలబద్ధకం ఉన్నవాళ్లు తింటే వెంటనే ఉపశమనం ఉంటుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మంటనీ వాపునీ తగ్గిస్తాయి. అందుకే కీళ్లనొప్పులు, ఆస్తమాతో బాధపడేవాళ్లకీ కూడా మంచి పోషకాహారం. కొర్రమీనులో ఎ, డి3, బి12, సి విటమిన్లతో పాటు కాల్షియం, ఫాస్ఫరస్‌, ఐరన్‌, జింక్‌, అయోడిన్‌, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం వంటి ఖనిజాలూ ఎక్కువే. ఇవన్నీ మెదడు పనితీరు, చర్మ సంరక్షణ, జుట్టు పెరుగుదలకి తోడ్పడతాయి.

**గాయాలు మానడానికి..**

కొర్రమీనులో కీలకమైన అమైనో ఆమ్లాలు, ఫ్యాటీ ఆమ్లాల సమ్మేళనం కండరాల పెరుగుదలకీ గాయాల నివారణకీ తోడ్పడుతుంది. ముఖ్యంగా గ్లైసిన్‌, అరాకిడోనిక్‌ ఆమ్లాలు గాయాలను మాన్పడానికి

**మిగతా 3వ పేజీలో**

# అభివృద్ధి పనులకు సమిష్టి కృషి ఆవశ్యం



**కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి - రైల్వే, హౌసింగ్, ఆర్ఓబి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి**

**టెండర్లు పూర్తయిన పనులకు త్వరలో శంకుస్థాపన - పెండింగ్‌లో ఉన్న గృహాలను త్వరలో పూర్తి చేస్తాం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పార్లమెంటు పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని కేంద్ర గ్రామీణ, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అందులో భాగంగా రైల్వే సంబంధిత బ్రిడ్జి పనులు అలాగే హౌసింగ్ శాఖకు సంబంధించిన పనులపై శనివారం గుంటూరు కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు.రైల్వే వంతెనకు సంబంధించి శంకర్ విలాస్ నిర్మాణంలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలు, ఎల్. సి. నెంబర్ 3 , 6, గుంటూరు - నంబూరు - నల్లపాడు - బండారుపల్లి, పలకలూరు ఆర్వో బీలు టెండర్లు పిలిచామన్నారు. శంకుస్థాపనలకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.. మంగళగిరి - నిడమర్రు నిర్మాణానికి సంబంధించి ఉన్న ఇబ్బందులను కూడా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. శ్యామల నగర్, సంజీవయ్య నగర్ పనులపై అధికారులతో రివ్యూ చేసి పలు అంశాలపై స్పష్టమైన వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. పెదకాకాని గేటు వద్ద ఆర్ఓబి ఏర్పాటుకు స్థానికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నట్లు చెప్పారు. కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఆ నిర్మాణానికి చర్య తీసుకుంటామని వెల్లడించారు. స్థానికంగా కొన్ని ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుంది. అందుకు స్థానికుల నుంచి అంగీకారం కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఆ ప్రయత్నాల్లో ఉన్నామని చెప్పారు. నూతన రైల్వే స్టేషన్ ను ఆధునికరించమని అధికారులకు గతంలోనే సూచించారు . అందుకుగాను సుమారు రూ. 5 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు.. హౌసింగ్ పైన కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. 13వేల ఇల్లు గత ప్రభుత్వంలో నిర్మించారు కానీ , ఊరికి దూరంగా నిర్మాణాలు చేపట్టడం, రవాణా మార్గాలు, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఏ ఒక్కరు అక్కడికి వెళ్ళడానికి ఇష్టపడటం లేదన్నారు.కేవలం 300 మంది మాత్రమే వారి వారి ఇళ్లను స్వాధీనం చేసుకోగలిగారు. ప్రజలు

**మిగతా 3వ పేజీలో**

## గంగవరంలో ఘనంగా గుండాల వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలం గంగవరం గ్రామంలో అక్షయ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో శుక్రవారం గుండాల వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి వేడుకలు అక్షయ ఫౌండేషన్ డైరెక్టర్ జి. మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల మున్సిపల్ చైర్మన్ బడేజానీ, సిపిఐ పార్టీ హుస్సేన్, చలవాది నారాయణ, పలువరు కూటమి నాయకులు, గురజాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బాబు. నాగేంద్రం. సుధాకర్. నాగేశ్వరరావు. జక్కరవి. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గుండాల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**– జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పి. అరుణ్ బాబు జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కె. శ్రీనివాసరావు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కే. మధులత , తహసిల్దార్ కె. గోపాల్ రావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ కె. చంద్రశేఖర్, ఏవో సిహెచ్ ఆదినారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ నందుగల శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపు నందు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్వాయిస్ లు పరిశీలించడమైనది. యూరియా భౌతిక నిల్వలు వ్యత్యాసం ఉన్నందున 108 బస్తాలకు అమ్మకాలను నిలుపుదల చేయడమైనది. ఎరువుల డీలర్ వద్ద వారు అమ్మకం జరిపిన రైతుల యొక్క అడ్రస్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని, ఎరువులనుఅధిక ధరలకు విక్రయించిన, ఇతర రాష్ట్రాలకు అమ్మకం జరిపిన సంబంధిత డీలర్ పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారంచట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ పి. అరుణ్ బాబు హెచ్చరించారు.

## శేషయ్యకు క్రీడారత్న అవార్డ్ ను ప్రదానం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని తారక రామ సాగర్ పార్క్ నందు ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్యర్యంలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కురం శివరామ శేషయ్య మాస్టర్ అథ్లెటిక్స్ లో సాధించిన విజయాలను, చేసిన సేవలను గుర్తిస్తూ ట్రస్ చైర్మన్ దీపాల పరంధామయ్య చేతుల మీదుగా క్రీడారత్న అవార్డ్ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు అచ్చిరెడ్డి సభాధ్యక్షత వహించారు. నాగిరెడ్డి మాస్టర్ మాట్లాడుతూ శేషయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మెమెంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివరామ శేషయ్యను ట్రస్టు సభ్యులు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు పాల్గొని అభినందించారు.

# గందరగోళంగా కొనసాగిన కౌన్సిల్ సమావేశం

**– అధికారుల తీరుపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం**
**– పద్ధతి మార్చుకోకపోతే సరెండర్ చేస్తాం**

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గందగోళంగా సాగింది. పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ పనితీరు సరిగా లేదని, కౌన్సిలర్లను పరిగణనలోకి తీసుకోకపోవడంపై ధ్వజమెత్తారు. పద్ధతి మార్చుకోకపోతే ఆయనను డీఎంఈ కి సరెండర్ చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రణాళికా విభాగం తీరుపైనా పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో భవన నిర్మాణ అనుమతుల్లో పక్షపాతం చూపుతున్నారని వైసిపిలల్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో నిలచిపోయిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్‌లు ఏకరువుపెట్టటంతో పాటు అక్రమ నిర్మాణాలపై అధికారులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించి సమావేశాన్ని ముగించారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శనివారం కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే టీడీపీ కౌన్సిలర్ తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు గంగానమ్మ తల్లి గుడి వద్ద రోడ్డు ఎందుకు నిర్మించటం లేదని ప్రశ్నించారు. రోడ్డు పల్లంలో ఉండటం వల్ల చిన్నపాటి వర్షానికే నీరు నిలచిపోతుందని, అది వ్యాపార కూడలి కావటం వల్ల వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వలపై ర్యాంప్‌లు ఉండటం వల్ల వ్యర్థాలు పేరుకుపోయి పారుదలేక ఇబ్బందులు ఏర్పడ్డాయని మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. మంజూరైన రోడ్డును ఎందుకు నిర్మించడం లేదో తెలియజేయాలని కౌన్సిలర్ కోరారు. రోడ్డుపై రోడ్డులు వేయమని ఎంఈ తెలిపారు. ఇంతలో టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి లేచి కౌన్సిలర్‌లకు గౌరవం ఇవ్వని ఎంఈని వెంటనే డీఎంఈకి సరెండర్ చేయాలని కోరారు. కౌన్సిల్ ఆమోదించిన పనులు ఎందుకు అడ్డుకుంటున్నారని చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధికారులను నిలదీశారు. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.






**అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి..**

తెనాలి పట్టణంలో యధేచ్ఛగా అక్రమ భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అడ్డుకోవటం లేదని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి ప్రశ్నించారు. ఏడాది నుంచి పట్టణంలో 4,5 అంతస్తుల నిర్మాణాలు అపిన అధికారులు ఇప్పుడు కొందరికే ఎందుకు అనుమతులు ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు మొఘల్ అహ్మద్ బేగ్, ఆవుల కోటయ్య, షేక్ దుబాయ్ బాబులు ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం నోటీసులు ఇస్తున్నట్లు అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీమన్నారాయణ తెలిపారు. ఇంతలో టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి లేచి గత ప్రభుత్వ హాయంలో అనేక భవనాలను అనధికారికంగా నిర్మించారని ఆరోపించారు. దీంతో చైర్‌పర్సన్ రాధిక తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష వార్డులపై వివక్ష చూపలేదని స్పష్టం చేశారు. అన్ని వార్డులను సమంగా అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరగటంతో సమావేశం గందరగోళంగా మారింది. చైర్‌పర్సన్‌కు మద్దత్తుగా వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్‌లు నిలచి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైర్‌పర్సన్ సమావేశాన్ని కొద్దిసేపు వాయిదా వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో అజెండాలోని మొదటి అంశం చదవటం పూర్తి కాగానే టీడీపీ కౌన్సిలర్ దేసు యుగంధర్ లేచి రణరంగ చౌక్‌లో జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు రూ. 4 లక్షలు ఖర్చు దేనికి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఖర్చు చేసేది రూ. 1 లక్ష బిల్లులు మాత్రం రూ. 4 లక్షలకు ఏలా పెడతారని కౌన్సిలర్‌లు గోగిరెడ్డి మానసారెడ్డి, బ్రహ్మేశ్వరరావులు ప్రశ్నించారు. దీనిపై విచారణ జరుపుతానని చైర్‌పర్సన్ హామీ ఇవ్వటంతో శాంతించారు. తన వార్డులో గుంతలు కూడ పూడ్వటం లేదని కోమరబత్తిని జయపాల్, వార్డులో అభివృద్ధి పనులు చేయించాలని షేక్ ఇస్మాయేల్‌లు, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అడుసుమల్లి వెంకటేశ్వరరావు, దాసరి వసంతరావులు కోరారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మిపతిరావు, పలువురు కౌన్సిలర్‌లు, కో అప్షన్ సభ్యులు, వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## తల్లికి ఆస్తి పై హక్కులు

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** తల్లికి సొంత ఆస్తిపై పూర్తి హక్కులు ఉంటాయి. ఆమె దానిని కొన్నా, వారసత్వంగా పొందినా లేదా బహుమతిగా అందుకున్నా సరే సర్వ హక్కులూ ఆమెవే. భారతదేశంలో రిలీజియన్, జెండర్, రిలేషన్‌ని బట్టి ఆస్తి హక్కులు మారుతుంటాయి. తండ్రి వీలునామా రాయకుండా మరణిస్తే, ఆస్తులు వారసత్వంగా ఎవరికి దక్కుతాయనే అంశాలపై చాలా మందికి అవగాహన ఉండే ఉంటుంది. కానీ తల్లి పేరిట ఉన్నఆస్తుల పంపిణీ ( మదర్స్ ప్రాపర్టీ రైట్స్) గురించి చాలా మందికి తెలియదు. తల్లికి సొంత ఆస్తిపై పూర్తి హక్కులు ఉంటాయి. ఆమె దానిని కొన్నా, వారసత్వంగా పొందినా లేదా బహుమతిగా అందుకున్నా సరే సర్వహక్కులూ ఆమెవే. ఆమె జీవితకాలంలో ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోవచ్చు, అమ్మవచ్చు లేదా గిఫ్ట్‌గా కూడా ఇవ్వవచ్చు. ఆమె పిల్లలు ఆమె జీవించి ఉన్నప్పుడు ఎటువంటి వాటాను క్లెయిమ్ చేయలేరు. కానీ ఆమె వీలునామా రాయకుండా మరణిస్తే ఎలా? ఆమె ఆస్తి చట్ట ప్రకారం ఎవరికి దక్కుతుంది? భారతీయ చట్టాల ప్రకారం, హిందువులు, ముస్లింలకు నియమాలు ఎలా ఉంటాయో పరిశీలిద్దాం.



ఆమె జీవితకాలంలో ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోవచ్చు, అమ్మవచ్చు లేదా గిఫ్ట్‌గా కూడా ఇవ్వవచ్చు. ఆమె పిల్లలు ఆమె జీవించి ఉన్నప్పుడు ఎటువంటి వాటాను క్లెయిమ్ చేయలేరు. కానీ ఆమె వీలునామా రాయకుండా మరణిస్తే ఎలా? ఆమె ఆస్తి చట్ట ప్రకారం ఎవరికి దక్కుతుంది? భారతీయ చట్టాల ప్రకారం, హిందువులు, ముస్లింలకు నియమాలు ఎలా ఉంటాయో పరిశీలిద్దాం.

హిందువు అయిన తల్లి ఆస్తి ఎవరు పొందుతారు? హిందూ వారసత్వ చట్టం, 1956 ప్రకారం, ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా మరణిస్తే, ఆమె ఆస్తి చట్టబద్ధమైన వారసులకు వెళుతుంది. భర్త, కుమారులు, కుమార్తెలు (మరణించిన కొడుకు లేదా కుమార్తె పిల్లల సహా) అందరికీ సమాన వాటాలు లభిస్తాయి. పైన పేర్కొన్న వారిలో ఎవరూ జీవించి లేకుంటే, ఆస్తి భర్త వారసులకు వెళుతుంది. భర్త వారసులు అందుబాటులో లేకుంటే, అది మహిళ సొంత తల్లిదండ్రులకు వెళుతుంది. ఆమె తల్లిదండ్రులు కూడా జీవించి లేకుంటే, అది ఆమె తండ్రి వారసులకు (సోదరులు, సోదరీమణుల మాదిరిగా) వెళుతుంది.

హిందువు అయిన తల్లి ఆస్తి ఎవరు పొందుతారు? హిందూ వారసత్వ చట్టం, 1956 ప్రకారం, ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా మరణిస్తే, ఆమె ఆస్తి చట్టబద్ధమైన వారసులకు వెళుతుంది. భర్త, కుమారులు, కుమార్తెలు (మరణించిన కొడుకు లేదా కుమార్తె పిల్లల సహా) అందరికీ సమాన వాటాలు లభిస్తాయి. పైన పేర్కొన్న వారిలో ఎవరూ జీవించి లేకుంటే, ఆస్తి భర్త వారసులకు వెళుతుంది. భర్త వారసులు అందుబాటులో లేకుంటే, అది మహిళ సొంత తల్లిదండ్రులకు వెళుతుంది. ఆమె తల్లిదండ్రులు కూడా జీవించి లేకుంటే, అది ఆమె తండ్రి వారసులకు (సోదరులు, సోదరీమణుల మాదిరిగా) వెళుతుంది.

కుమార్తెలు, కుమారులు, సవతి పిల్లల (స్టెప్ చిల్డ్రన్) హక్కులుకుమారులు: తల్లి వీలునామా లేకుండా మరణిస్తే వారికి ఆమె ఆస్తిపై సమాన హక్కు ఉంటుంది. కుమార్తెలు: వివాహితులైనా లేదా అవివాహితులైనా, కుమార్తెలకు కూడా సమాన వారసత్వ హక్కులు ఉంటాయి. చట్టం వారికి కుమారులతో సమానమైన చట్టపరమైన హెూదాను ఇస్తుంది. 2005లో చేసిన సవరణ నుంచి కుమార్తెలను కూడా కోపార్సెనర్‌లుగా పరిగణిస్తారు. అంటే వారు పూర్వీకుల ఆస్తిని విభజించమని క్లెయిమ్ చేయవచ్చు, డిమాండ్ చేయవచ్చు.

**కుమార్తెలు, కుమారులు, సవతి పిల్లల (స్టెప్ చిల్డ్రన్) హక్కులు**

కుమారులు : తల్లి వీలునామా లేకుండా మరణిస్తే వారికి ఆమె ఆస్తిపై సమాన హక్కు ఉంటుంది.

కుమార్తెలు: వివాహితులైనా లేదా అవివాహితులైనా, కుమార్తెలకు కూడా సమాన వారసత్వ హక్కులు ఉంటాయి. చట్టం వారికి కుమారులతో సమానమైన చట్టపరమైన హెూదాను ఇస్తుంది. 2005లో చేసిన సవరణ నుంచి కుమార్తెలను కూడా కోపార్సెనర్‌లుగా పరిగణిస్తారు. అంటే వారు పూర్వీకుల ఆస్తిని విభజించమని క్లెయిమ్ చేయవచ్చు, డిమాండ్ చేయవచ్చు.

సవతి పిల్లలు: వారికి వారి సవతి తల్లి ఆస్తిపై ఆటోమేటిక్ హక్కులు ఉండవు. వారిని చట్టబద్ధంగా దత్తత తీసుకుంటే లేదా వీలునామాలో పేరు ఉంటేనే వారసత్వంగా పొందగలరు. అరుదైన సందర్భాల్లో, కోర్టులు వారి కేసును డిపెండెన్సీ కోణంలో చూడవచ్చు. కానీ హిందూ వారసత్వ చట్టం కింద మాత్రం హక్కులు ఉండవు.

సవతి పిల్లలు: వారికి వారి సవతి తల్లి ఆస్తిపై ఆటోమేటిక్ హక్కులు ఉండవు. వారిని చట్టబద్ధంగా దత్తత తీసుకుంటే లేదా వీలునామాలో పేరు ఉంటేనే వారసత్వంగా పొందగలరు. అరుదైన సందర్భాల్లో, కోర్టులు వారి కేసును డిపెండెన్సీ కోణంలో చూడవచ్చు. కానీ హిందూ వారసత్వ చట్టం కింద మాత్రం హక్కులు ఉండవు.

ఆస్తి రకాలు వారసత్వాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి

సంపాదించిన ఆస్తి: ఇది తల్లి కొనుగోలు చేసిన లేదా సంపాదించిన ఆస్తి. ఆమె వీలునామా లేకుండా మరణిస్తే, దానిని భర్త, కుమారులు, కుమార్తెల మధ్య సమానంగా పంచుతారు.

పూర్వీకుల (కోపార్సెనరీ) ఆస్తి: ఇది ఆమె కుటుంబ వంశం నుంచి వారసత్వంగా వస్తుంది. కుమార్తెలు, కుమారులు పుట్టుకతో సమాన హక్కులను కలిగి ఉంటారు. ఆస్తిని అన్ని చట్టపరమైన వారసులకు పంచుతారు.

వారసత్వ ఆస్తి: తల్లి తన తల్లిదండ్రులు లేదా అత్తమామల నుంచి ఆస్తిని వారసత్వంగా పొందితే నియమాలు కొద్దిగా భిన్నంగా ఉంటాయి. ఆమె పిల్లలు లేకుండా మరణిస్తే, ప్రాపర్టీ ఆరిజన్‌ని బట్టి ఆస్తి ఆమె తల్లిదండ్రుల కుటుంబానికి లేదా భర్త కుటుంబానికి వెళ్ళవచ్చు.

ముస్లింలకు, వారసత్వం ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్ట్, 1937 ద్వారా అమలవుతుంది. తల్లి మరణం తర్వాత ఆస్తి పంపిణీ చేస్తారు, ఎవ్వరికీ జన్మహక్కు లేదు. కుమారులకు కుమార్తెల కంటే రెండింతలు వాటా లభిస్తుంది. ఒకే కూతురు ఉంటే, ఆమెకు ఆస్తిలో సగం లభిస్తుంది. ఎక్కువ మంది కుమార్తెలు ఉండి, కొడుకులు లేకపోతే, వారిద్దరికీ కలిపి మూడింట రెండు వంతులు లభిస్తాయి. ఒక ముస్లిం తల్లి తన ఆస్తిలో మూడింట ఒక వంతు మాత్రమే వీలునామా చేయవచ్చు. మిగిలినది చట్టబద్ధమైన వారసులకు వెళ్లాలి.

# మత సామరస్యానికి ప్రతీక వినాయక చవితి వేడుక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** "భక్తి ప్రపత్తులు, సంస్కృతి సంప్రదాయాలకు మాత్రమే కాక సామాజిక చైతన్యానికి ప్రతీక వినాయక చవితి వేడుక" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకే కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ పర్వ దినాన్ని సంతోషంగా జరుపుకుంటారని ఆయన వివరించారు. గుంటూరులో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న వినాయక చవితి వేడుకలకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు చవితి పందిళ్ళ వద్ద అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. తొలుత మత సామరస్యానికి అసలు సిసలు నిర్వచనం చాటి చెప్పేలా గుంటూరు కంకరగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని గాజుల వారి వీధిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కరీం లాలా అనే వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ నేత ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని లేళ్ళ అప్పిరెడ్డి సందర్శించారు. అనంతరం బృందావన్ గార్డెన్స్, హౌసింగ్ బోర్డు కాలనీ, హనుమాన్ నగర్ 2వ లైన్, ఏటీ అగ్రహారం 12, 17 లైన్లు, రామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్ళలో కొలువుదీరిన గణనాధులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వాడవాడల్లో మత సామరస్యం వెల్లి విరుస్తోందని తెలిపారు. ఎక్కడ చూసినా అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా ఈ వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఇది సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అభిప్రాయపడ్డారు. అసలు అందరినీ ఒక్కటి చేసేవే పండుగలని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి వినాయక చవితి వేడుకలు తరతమ బేధాలు, చిన్నా పెద్దా తారతమ్యాలతో పాటు కుల మతాల అడ్డుగోడలను సైతం బద్దలు కొడుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో సమిష్టి తత్వంతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, ఆయా మండపాల నిర్వాహకులు యడ్లపల్లి సాంబశివరావు, సాయి, మోహన్, వంగా తరుణ్‌కుమార్ రెడ్డి, నాగండ్ల ఓంకారేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ, అరవింద్, లక్ష్మీ, అన్వేష్, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రమణయ్య, బొమ్మల నాగరాజు, నూకరాజు, కోటేశ్వరరావు, స్థానిక నేతలు సురసాని వెంకటరెడ్డి, వనజాక్షి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యర్రం కృష్ణారెడ్డి, పార్టీ నేతలు ఓర్చు శ్రీనివాసరావు, పరిశపోగు శ్రీనివాసరావు, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, కౌండిన్య పాల్గొన్నారు.

# నిజం నిద్ర లేచే లోపు లోకాన్ని చుట్టి వస్తున్న అబద్ధం : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. "నిజం నిద్ర లేచే లోపు అబద్ధం లోకాన్ని చుట్టివస్తున్న గడ్డు కాలం! సంక్షేమాన్ని అటకెక్కించి రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలా కుట్రలు పన్నుతున్న కలికాలం!!" ఈ నేపథ్యంలో నిజాన్ని బతికించడం కోసం.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం.. దుష్ట పాలన అంతానికై నిస్వార్థంగా తమ సెల్ ఫోనునే ఆయుధంగా మలచుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సాగిస్తున్న యుద్ధం అనిర్వచనీయమని ఆయన అభినందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా నియమితులైన రమేష్ సాహు శనివారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా విభాగం వెన్నెముక వంటిదని వ్యాఖ్యానించారు. ఎన్ని కష్టాలు పడినా.. మరెన్ని కేసులు పెట్టినా.. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న నిజమైన జగనన్న వారియర్స్ సోషల్ మీడియా సైన్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగిందని లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తన అనుకూల మీడియా ద్వారా అవాస్తవాలను అత్యంత వేగంగా ప్రచారం చేస్తున్న తరుణంలో.. దాన్ని సమర్ధవంతంగా తిప్పి కొట్టేందుకు మనకున్న ఏకైక సాధనం సోషల్ మీడియా అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేతలు వలివేటి వెంకటరమణ, షేక్ రబ్బానీ, యాదాల చిన్న, కౌండిన్య, సుబ్బరాజు, చందు పాల్గొన్నారు.


శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం,
పెదకాకాని గ్రామము మరియు మండలము,గుంటూరు జిల్లా.

ఆర్.సి.నెం.ఎ1/5/2025, తేది.30/08/2025.

టెండర్ ప్రకటన

సదరు దేవస్థానమునకు సంబంధించి **ది.22.09.2025 నుండి ది.02.10.2025 వరకు జరుగు** శ్రీ దేవిశరన్నవరాత్రోత్సవములు సందర్భముగా ఈ దిగువ తెల్పిన ఐటములకు సీల్డ్ టెండర్లను పిలువటమైనది.(1) ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ (2) ప్రత్యేక పూల అలంకరణ (3) బ్యాండ్ మేళము (4) పెండ్యాల్స్ (5) హిందు మతమునకు చెందిన వంట మాస్టర్ (వంట తయారీ, వడ్డెన, వంటపాత్రలు శుభ్రపరచుటతో కలిపి కాంట్రాక్టుగా 10 మంది వ్యక్తులతో)

పై ఐటములకు టెండరు షెడ్యూల్స్ **ది.07.09.2025 నుండి ది.09.09.2025** వరకు కార్యాలయ పనివేళల నందు ఒక్కొక్క టెండరు రూ.1000/-లు చొప్పున విక్రయించబడును. టెండర్లు స్వీకరించు **చివరి తేది.10.09.2025** ఉదయం గం.10.30 లోపు కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు దాఖలు చేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం.12.00ల సమయమునకు హాజరైన టెండర్లుదారుల సమక్షమున దేవస్థాన కార్యనిర్వహణాధికారిచే సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లను నేగోషియేషన్ చేయు మరియు రద్దుపరచు పూర్తి అధికారము దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారికి కలదు. ఇతర వివరముల కొరకు సెల్.8501078888, ద్వారా తెలుసుకొనగలరు.

సం/- జి.వి.డి.యన్.లీలాకుమార్, ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి


## ఆరోగ్యానికి మేలు..కొర్రమీను.!



(మొదటి పేజీ తరువాయి)

సాయపడతాయి. గ్లైసిన్ అనే అమైనో ఆమ్లం కొల్లాజెన్‌లో కీలకమైంది. చర్మ నిర్మాణం, పుండ్లు, గాయాలు మానడానికి తోడ్పడుతుంది. అలాగే అరాకిడోనిక్ అనే ఫ్యాటీ ఆమ్లం కూడా గాయాల్ని నయం చేయడానికి సాయపడుతుంది. అందుకే ఈ రెండు ఆమ్లాలూ పుష్కలంగా ఉన్న ఈ చేప సిజేరియన్, ఇతరత్రా సర్జరీలు చేయించుకున్నవాళ్లకీ మంచిది. అయితే ఒక్క విషయం... మంచినీటి చేప కాబట్టి సముద్ర చేపలతో పోలిస్తే మెర్క్యూరీ కాలుష్యం బారినపడే ప్రమాదం తక్కువే అయినప్పటికీ గర్భిణులు తగు మోతాదులో మాత్రమే ఈ చేపలను తినవచ్చు.

## అభివృద్ధి పనులకు సమిష్టి కృషి ఆవశ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు ఇష్టపడటం లేదు అనేదానిపై ఒక ప్రత్యేకమైన తీసుకోవడానికి, ప్లాన్ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.అక్కడ కావలసిన సౌకర్యాలు ఏర్పాట్ల కోసం ఉన్న బడ్జెట్ నుంచి సరిపోతుందా! లేదా! మరింత అవసరమవుతాయా! వంటి అనే అంశాలపై కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి కొన్ని అబ్జెక్షన్ బుల్, అన్ అబ్జెక్షన్ బుల్ సంబంధిత ఇళ్లకు పలు ఇబ్బందులు ఉన్నాయి. వాటి అన్నిటిని పరిష్కరించేందుకు కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గుంటూరు పార్లమెంట్లు పరిధిలో ఉన్న ప్రజలకు హౌసింగ్ ఎలా ఏర్పాటు చేయాలనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు..ఇకనుంచి ప్రతి నెల హౌసింగ్ అంశాలపై రివ్యూ చేస్తామని చెప్పారు. గుంటూరు తూర్పుఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్ట్ లపై కూడా సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి సహకారంతో చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ లేకపోతే స్థలాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల ఎల్లకు సహకారం అందించేలా ఆధారం కల్పించేలా ప్రభుత్వం అండగా ఉంటూ పట్టాలు అందించే విధంగా పెమ్మసాని ఆధ్వర్యంలో చర్యలు తీసుకోబోతున్నాం. అదేవిధంగా అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రతి అంశం లోను సంక్షేమాన్ని అందించేలా సహకరిస్తున్న కేంద్రమంత్రి కి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని), కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, డీఆర్వో కాజావలి, ఎమ్మెల్సీ ఏసు రత్నం, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు రైల్వే డిఆర్ఎం సుదేశ్న సేన్, గతి - శక్తి డిప్యూటీ సీ ఈ నోయల్ ఇతర అధికారులు పాల్గొన్నారు,



## స్మార్ట్ రేషన్ కార్డులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్

### రేషన్ పారదర్శకంగా పంపిణీకి చర్యలు - గుంటూరు తూర్పులో 99 వేల కార్డులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు స్మార్ట్ కార్డుల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గానికి 99, 061 స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రేషన్ దుకాణాల వద్ద డీలర్లు, సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు. స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యావసర పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టబోతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు తప్పనిసరైన నేపథ్యంలో ఈ కార్డుల పంపిణీ ద్వారా నిరుపేదలకు మేలు జరగబోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ సుభాని, సివిల్ సప్లై డీటీ భాస్కర్ పాల్గొన్నారు.

# గీతిక సిబిఎస్ఇ స్కూల్ లో ఘనంగా తెలుగు భాష దినోత్సవ కార్యక్రమం

### – ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ తాళ్లపల్లి వెంకటరామిరెడ్డి





**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని టోల్ ప్లాజా సమీపంలో గల గీతిక సీ బీ ఎస్ ఇ స్కూల్లో తెలుగు భాష దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డైరెక్టర్ హాజరయ్యారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు వంటి తీయని భాష ఇంకొకటి ఏదీ లేదని గీతిక సి బి ఎస్ ఇ స్కూల్ చైర్మన్ తాళ్లపల్లి బాలగంగాధర్ రెడ్డి అన్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలుగు భాష దినోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉప చైర్మన్ తాళ్లపల్లి పద్మశ్రీ మాట్లాడుతూ తెలుగు ప్రజలుగా మనం పుట్టటం ఎంతో అదృష్టమని అటువంటి తెలుగు భాషను మనం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తాళ్లపల్లి వెంకటరామిరెడ్డి, ఉప చైర్మన్ తాళ్లపల్లి పద్మశ్రీ, ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ఎరువుల కొరత నివారించాలి

### –రైతు సంఘం డిమాండ్



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు, కాకుమాను మండలాలలో ఎరువుల కొరత నివారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పెదనం దిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సంఘం సమావే శంలో మాట్లాడుతూ మార్కెట్లో యూరి యా, డిఏపీ కొరత తీవ్రంగా ఉందని, ఎరువులు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాకుమాను మండ లంలో అత్యధికంగా వరి సాగు చేశారని, వరికి ప్రస్తుతం ఎరువులు వేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రైవేటు వ్యక్తులు యూరియా బ్లాక్ లో 400 రూపాయలకు అమ్ముతున్నారని తెలిపారు. సొసైటీలలో, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉండటం లేదని, పెదనందిపాడు మండలంలో పత్తి పంట అధికంగా సాగు చేశారు. ఈ పంటకు 40 రోజులు అనంతరం ఎరువులు అందిం చాలని, ఈ పరిస్థితుల్లో ఎరువుల కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల వెంటనే చొరవ తీసుకొని ఎరువుల కొరత నివారించాలని, బ్లాక్ మార్కెట్ ఆపాలని, సొసైటీలలో, రైతు సేవా కేంద్రాలలో తగినన్ని ఎరువులు అందు బాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలని, రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకు కొనాలని కోరారు.

ఇప్పటివరకు కొన్న పొగాకు కు ఒక్కరూపాయి కూడా రైతులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సాగు మొదలై, పెట్టుబడులు పెట్టవలసిన నేపథ్యంలో రైతుల వద్ద డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, పసుపులేటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఓటమికి పోలీసులే కారణం కానున్నారు : డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



**నేటిదినపత్రికసూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి :** వచ్చే 2025 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పాలన ప్రజలకు నచ్చక ఓడిపోదని కేవలం పోలీసుల తీరు వల్లే ఘోరంగా ఆ పార్టీ ఓడిపోబోతుందని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ జోస్యం చెప్పారు. శనివారం పల్నాడు హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలకు అతీతంగా చేసుకునే పండగ వినాయక చవితి. అలాంటి పండుగను కూటమి ప్రభుత్వ పెద్దలు గతంలో లాగ ఎలాంటి అనుమతులు అవసరం లేదని చెప్పింది సంబంధిత స్టేట్ మెంట్‌ను చూపించి గుర్తు చేశారు. పోలీసుల మీద గౌరవంతో చవితి వేడుకలకు పోలుసుల అనుమతిని ఆన్లైన్ ద్వారా పొందామని అయినా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి వైసీపీ నేత బొమ్మని తెలిసి ఆపించారని ఆరోపించారు. ప్రత్యేక్ష్యంగా అధికార పార్టీకి పోలీస్ బాస్‌లు సహకరిస్తూ ప్రతిపక్ష పార్టీ వ్యక్తులని అడ్డుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. కేవలం స్థానిక ఎమ్మెల్యే పర్మిషన్ లేకుండా డిజె సౌండ్స్ పెట్టుకోవడానికి వీలు లేదని పోలీసులు చెప్పటం విడ్డూరంగా ఉందని చెప్పుకొచ్చారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా కూటమి శ్రేణులు డిజె, పార్టీ జెండాలతో తమ తమ నాయకుల ఫోటోలతో డాన్సులు వేస్తూ వెళ్లడం పోలీసులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు మాత్రం అన్ని అనుమతులు తీసుకున్నా డీజే ఆపడం సమంజసం కాదని రాబోవు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ ఓటమికి పోలీసులే ఖచ్చితంగా కారణం అవుతారని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మండల లీగల్ సర్వీస్ కమిటీ మరియు పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పిడుగురాళ్ల పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిడుగురాళ్ల కోర్టు న్యాయమూర్తి టి. ప్రవళిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆశయాలు నెరవేరాలి అంటే తమ చదువులు ఆపకుండా, బాల్య వివాహాలుకు చేసుకోకుండా వుండాలని, అప్పుడు ఉన్నత స్థాయికి వెళతారని అన్నారు. ఈ కార్యక్రమం లో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. కుమారస్వామి మాట్లాడుతూ, విద్యార్థులు మీ స్నేహితులు కు ఎవరికీ అయినా బాల్య వివాహం జరుగుతుందని మీకు తెలిస్తే ఉపాధ్యాయులు కానీ, మీ తల్లితండ్రులు ద్వారా పోలీస్ లకు తెలియజేయాలని చెప్పినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, శనివారం పాఠశాల కు వచ్చి పిల్లలకు మంచి సలహాలు ఇచ్చిన న్యాయమూర్తి, న్యాయవాదులకు అధ్యాపకులు, విద్యార్థులు, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, న్యాయవాది పి. మాణిక్యం పాఠశాల సిబ్బంది తోపాటు పట్టణ ఎస్ ఐ. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ పిడుగురాళ్ల వారికి గౌరవ న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాలికలకు పెన్సిల్స్ పంపిణీ చేశారు.

# కాంక్రీటు తయారీలో నూతన విధానానికి శ్రీకారం చుట్టిన కెఎల్‌యూ పరిశోధనా విద్యార్థి బ్రహ్మచారి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణాలలో ఖర్చులను తగ్గిస్తూ ఎక్కువ కాలం మనగలిగే విధంగా కాంక్రీటును తయారు చేయడంలో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మచారి విజయం సాధించారు. ఈ పరిశోధనలో విజయం సాధించినందుకుగాను కెఎల్ డీమ్డ్ వర్శిటీ ఆయనకు పీహెచ్.డి డిగ్రీ ప్రధానం చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రెంటచింతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన ఆచార్య నాగార్జునా యూనివర్శిటీలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ను జెఎన్ టియు కాకినాడలో పూర్తి చేశారు. అనంతరం ఆయన సివిల్ ఇంజనీరింగ్ పట్ల ఎంతో మక్కువతో స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ పైన పరిశోధనా విద్యార్థిగా చేరి కాంక్రీటు తయారీలో అనేక రకాల పరిశోధనలు చేశారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి కాంక్రీట్ తయారీ పైన పట్టు సాధించారు. అందులో బాగంగా వివిధ సిమెంటీయస్ పదార్థాలు, గ్లాస్ ఫైబర్స్తో కూడిన రీన్ఫోర్స్డ్ కాంక్రీట్ బీమ్లలో ఫ్లెక్సురల్ లోడింగ్, డ్యూరబిలిటీపై పరిశీలన అనే శీర్షికతో ఆయన సమర్పించిన పరిశోధన ప్రబంధాన్ని ఎగ్జామినర్స్ సమీక్షించి పరిశోధనలోని నూతనత, సాంకేతిక విలువ, అన్వయ యోగ్యతను ప్రశంసించారు. ఈ పరిశోధనను సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్లు డాక్టర్ వి.రంగారావు, డాక్టర్ బి. కామేశ్వరరావుల మార్గదర్శకత్వంలో పూర్తయింది. కాంక్రీట్ బీమ్లు వంగిపోయి భరించే సామర్థ్యాన్ని, దీర్ఘకాలిక దృఢత్వాన్ని పెంపు దిశగా ప్రత్యామ్నాయ సిమెంటీయస్ పదార్థాలను ఆయన కనుగొన్నారు. గ్లాస్ ఫైబర్స్ వినియోగాన్ని ఆయన సమగ్రంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ లోని కాంక్రీట్ తయారీ మార్పుల గురించి ఆయన చేసిన విశేషకృషిని అభినందిస్తూ కెఎల్ వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు పిహెచ్ డి డిగ్రీని ప్రధానం చేశారు. రిజిస్ట్రార్ డా. కె. సుబ్బారావు మాట్లాడుతూ ఈ పరిశోధన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాల్లో దీర్ఘకాలిక స్థిరత్వ సామర్థ్యం, నాణ్యత పెంపుకు దోహదపడుతుందన్నారు. కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మ చారి చేసిన పరిశోధనా ఫలితాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ మన్నిక కలిగిన కాంక్రీటును అందించడం కెఎల్ విశ్వ విద్యాలయానికి గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా పిహెచ్ డి డిగ్రీని అందుకున్న కెఎల్ యు పరిశోధనా విద్యార్థి కన్నెగంటి జ్యోతిష్య బ్రహ్మచారిని వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ ఏ. వి. ఎస్. ప్రసాద్, డాక్టర్ కె. రాజశేఖరరావు, ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమాండర్ సీనియర్ డైరెక్టర్ గురుమూర్తి, కెఎల్ నిర్మాణ రంగ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. హనుమంతరావు, డీన్ క్వాలిటీ డాక్టర్ కె. రామకృష్ణ, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాజేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జె. డి. చైతన్య కుమార్ తదితరులు పరిశోధకుడిని అభినందించారు.

# దమ్ము ఉంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించండి : ఎమ్మెల్యే జూలకంటి

### – జగన్ నీచ రాజకీయాలతో విభజన రాజకీయం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కారంపూడిలో జరిగిన సమావే శంలో మాట్లాడిన ఆయన, వైసీపీ నేతల ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

“వైసీపీ నాయకులారా..., నిజంగా మీకు ధైర్యం ఉంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి నీచ రాజకీయాలతో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. ప్రజలు ఇప్పటికే మీ పార్టీకి ఒకసారి సమాధి కట్టారు. అయినా జగన్‌కు బుద్ధి రాలేదు. మరోసారి ప్రజలు వైసీపీకి శాశ్వతంగా సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు” అని జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే చంద్రబాబు నాయుడు లక్ష్యం : యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నుండి అన్న నందమూరి తారక రామారావు నీరుకు ఉన్న విలువ తెలిసి సాగునీటికి,త్రాగునీటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఎక్కువ సాగునీటి ప్రాజెక్టులకు మరియు లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మించి ఆంధ్ర రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది నందమూరి తారక రామారావు ది అని,మన పక్కన ఉన్న తమిళ సోదరుల దాహార్తి తీర్చడం కొరకు తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మించి రాయలసీమను మరియు తమిళనాడుకు సాగునీరు, త్రాగునీరు, అందించిన రైతు బాంధవుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. అలాగే అన్న స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2014 నుండి 19 లో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కడపలోని పులివెందులకు, మరియు చిత్తూరు జిల్లాకు సాగునీరు, త్రాగునీరు అందించిన రైతు నాయకుడు చంద్రబాబు అని యాగంటి గారు వెల్లడించారు. 2014 నుండి 19 కాలంలో 12,500 కోట్లలతో రాయలసీమలోని నీటి ప్రాజెక్టులకు ఖర్చు పెట్టి దాదాపుగా రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు 80 శాతం పూర్తి చేసిన ఘనత చంద్రబాబు అని దాని తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ కేవలం 2 % కూడా పనులు పూర్తి చేయకుండా రాయలసీమకు అన్యాయం చేసి రాయలసీమ రైతులను మోసం చేసిందని రైతుల గొంతు కోసిన పార్టీ వైసిపి పార్టీ అని యాగంటి వెల్లడించారు మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ 15 నెలల కాలంలో 3890 కోట్లు కేటాయించి రాయల సీమని రతనాలసీమ చేయడానికి యుద్ధ ప్రతిపాదకన హంద్రీనీవా ప్రాజెక్టు పనులు పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రానికి చివర నియోజకవర్గమైన కుప్పం కి కృష్ణా జలాలని 730 కిలోమీటర్ల ప్రవహించి కుప్పనికి నీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిది అని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రఫా రఫా పార్టీని అని కోరుకోవడం లేదు అని అభివృద్ధిని, మరియు సంక్షేమాన్ని కోరుకుంటున్నారని అందుకే కూటమి పార్టీలకు 164 సీట్లు భారీ మెజార్టీ అందించారని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూడా చంద్రబాబు నాయుడు గారికి ఉన్న పరిపాలన అనుభవం తోటి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆశించిన విధముగా రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను భారీగా అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఇప్పటికే ప్రజలకు చేరవేసి రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి ఉపయోగకరమైన సాగినీటి ప్రాజెక్టులను, లిఫ్ట్ ఇరిగేషన్లను యుద్ధ ప్రాతిపదికంగా పూర్తి చేస్తున్న విజనరి లీడర్ నారా చంద్రబాబునాయుడు అని యాగంటి వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరానికి సాగునీరు అందించి పుష్కలంగా పంటలు పండించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేయటమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలాగే మాచర్ల నియోజకవర్గ ప్రజలు గత 70 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వరకపొడిసెల ప్రాజెక్టు కూడా తొందర్లో మన ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో ప్రాజెక్టును పూర్తి చేసి మన పల్నాడు ప్రాంతంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే మహోత్కరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అని యాగంటి వెల్లడించారు.

వైసిపి పార్టీ చేసే మోసపూరితమైన తప్పుడు ప్రచారాలని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని 2019లోనే వైసిపి పార్టీ నమ్మి ఓటు వేసినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని కావున వైసీపీ పార్టీని ఇంకెప్పుడు కూడా నమ్మి మోసపోవద్దని అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని యాగంటి రాష్ట్ర ప్రజల ను కోరారు.. ఈ కార్యక్రమంలో తిక్క కొండలు, శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ రామారావు,, డాన్ శీను,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, దుర్బాకుల ప్రసాద్, మస్తాన్వలి, రఫీ, తదుపర నాయకులు పాల్గొన్నారు..

## దేశాలు వేరైనా ప్రేమలు ఒక్కటే : దిలీప్ రాజా

**– తెనాలిలో కెనడా దేశానికి చెందిన సేవా పరాయణుడు 'లేరీ' సంస్మరణ సభ**



**తెనాలి, మేజర్ న్యూస్ :** దేశాలు వేరైనా ప్రేమలు ఒక్కటేనని సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక రత్న కాన్ఫిరెన్స్ హాల్లో శనివారం జరిగిన పాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు . కెనడ దేశంలో ఉన్న తన మిత్రుడు,సాంఘిక సేవా పరాయణుడు, సహోదరుడు 'లేరీ' ఆకస్మిక మరణం సందర్భంగా వందమంది పాస్టర్లతో జ్ఞాపకార్థ కూడికను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సహోదరుడు ' లేరీ' ని తానెప్పుడూ చూడలేదన్నారు. కాని ఆయన తన భార్య ' డెబోరా' తో కలసి పేదలకు చేసిన సహాయాలు ఎన్నటికీ మర్చిపోలేనని దిలీప్ రాజా వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బిషప్ డాక్టర్ గోరికపూడి భాగ్య రాజు మాట్లాడుతూ ప్రేమలకు ఎల్లలులేవని సహోదరుడు ' లేరీ ' సంస్మరణ సమావేశాన్ని భారత దేశంలో నిర్వహించడమే నిదర్శనమన్నారు. సమావేశానికి పినపాటి సురేష్ బాబు స్వగతం పలకగా రావూరి సురేష్ బాబు వందన సమర్పణ చేసారు. కాగా పాస్టర్ల సమావేశంలో గుంటూరు,కృష్ణా జిల్లాల నుండి వందమందికి పైగా పాల్గొన్నారు.

## సిఆర్‌డిఏ కమిషనర్ ససమీక్ష

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శనివారం కలెక్టరేట్ లోని డీ ఆర్ సి సమావేశ మందిరం లో సీఆర్డిఏ కమిషనర్ కె. కన్నబాబు సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ్ తో కలసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.



సదరు సమీక్షలో అమరావతి భూ సమీకరణ పథకంలో రైతుల నుండి సేకరించిన అసైన్‌మెంట్ ల్యాండ్ దరఖాస్తుల పరిష్కారం పెండింగ్ లో గల ఇతర అంశములపై చర్చించి సంబంధిత అధికారులకు కమిషనర్ కె. కన్నబాబు పలు సూచనలు. చేశారు . ఈ సమీక్షలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, సి. ఆర్. డి. ఎ. యూనిట్ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సంబంధిత మండల తాహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా అరెస్ట్

**– రూ. 15 వేలు విలువగల 2.2 కేజీల గంజాయి స్వాధీనం**
**– వెస్ట్ డి. ఎస్. పి కే అరవింద్**

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**

చెడు వ్యసనాలకు బానిసలై, సులభంగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో యువకులు గంజాయిని అధిక లాభంతో అమ్ముతున్న వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు వెస్ట్ డి ఎస్ పి కే అరవింద్ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు గుంటూరు వెంకటప్ప కాలనీ చెందిన మందా ఆదాం,మందా దావీదు, కటారి రాజశేఖర్, షేక్ ఇర్ఫాన్, వెలివల ఇమ్మానుయేలు, ఒక బాలుడు ముతక ఏర్పడి పలనాడు జిల్లా మాచర్ల ఏరియా నుండి గంజాయి కొని తెచ్చి ఆ గంజాయిని లోకల్ గా గంజాయి అమ్మే వారికి కొంత అమ్మి మిగతా గంజాయి ప్యాకెట్లలో ప్యాక్ చేసి యువతకు, దారిని పోయే వారికి అధిక లాభాలకు అమ్ముకుంటున్నారని డీఎస్పీ తెలిపారు. కొన్ని నెలల నుండి ఇద్దరు కలిసి మాచర్ల నుండి గంజాయికుని తెచ్చి గుంటూరు ఏరియాలో అమ్ముకొని గంజాయి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరు కలసి సుమారు వారం రోజుల క్రితం మాచర్ల వెళ్లి గంజాయి కొనుక్కొని గుంటూరు తీసుకువచ్చి గతంలో వీరు వద్ద గంజాయి కొనుగోలు చేసిన గంజాయి అలవాటు ఉన్న నలుగురి వ్యక్తులు వచ్చి కొనుగోలు చేస్తున్న సమాచారం తెలియడంతో నగరంపాలెం సి ఐ నజీర్ బేక్ సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని రూ. 800 అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసును త్వరితగా పూర్తి చేసిన సిఐ నజీర్ బేగ్ ను,సహకరించిన సిబ్బంది ఎస్సై రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ కొండలు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, గంగరాజులను జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్, వెస్ట్ డిఎస్పి కే అరవింద్ అభినందనలు తెలిపారు.



## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :**

పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కాకుమాను ఎమ్ ఈ వో –1 కెనడీ అన్నారు. శనివారం మధ్యాహ్నం కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాకుమాను కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పాల్గొన్న ఎమ్ ఈ వో కెనడీ మాట్లాడుతూ ఎఫ్ ఏ 1 గ్రేడ్ గురించి, లాంగ్ ఆబ్సెంటెస్ గురించి ఉపాధ్యాయులును అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు అందరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ భాస్కర్, రంగారావు, అంకారావు, వీరయ్య చౌదరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుప్పురావుకాలనీ చెందిన ఆకురాతి నాగరత్నంకు రూ. 18,000, వీవర్స్‌కాలనీకి చెందిన పాలమర్తి ప్రవళికకు రూ. 30,786, బ్యాంకు కాలనీకి చెందిన సయ్యద్ ముంతాజ్‌కు రూ. 28,795 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందించి ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వంగర పెద్ద లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రి, బట్టు వెంకటేశ్వరావు, షేక్ కరీముల్లా, షేక్ నాగూర్ (బచ్చా), జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, గద్దె శ్రీమన్నారాయణ, గోలిబాబురావు బండారు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యరపతినేని నగర్ లో లడ్డు వేలంపాట



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పండగ రోజున గణపతిని ఆరాధించిన తర్వాత, కొన్ని రోజులు గడిచాక నిమజ్జన శోభాయాత్రలు జరుగుతాయి. ఈ సందర్భంలో వినాయకుడి ప్రసాదంగా ఉంచిన లడ్డూలకు జరిగే వేలంపాటలు ప్రత్యేక ఆకర్షణగా మారుతుంటాయి. ఈ క్రమంలో పిడుగురాళ్ల లోని యరపతినేని కాలనీలోని శ్రీ గణేష్ భక్తి సమితి ఆధ్వర్యంలో తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా స్వామి వారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించి మూడవ రోజున గణేష్‌ని ప్రసాదం లడ్డు వేలం పాట జరిగింది. స్వామి వారి లడ్డూ ప్రసాదం దాత కొండోజి ప్రసాద్ చారి. అన్నదాన కార్యక్రమం అనంతరము స్వామివారి లడ్డు వేలం పాట జరిగినది. వేలం పాటలో స్వామి వారి లడ్డును శ్రీసాయి శివ మార్బుల్స్ అండ్ గ్రానైట్స్ షాప్ వారు 12,516 రూపాయల ధరకు దక్కించుకున్నారు. అనంతరం కమిటీ వారు వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించి,స్వామివారి ప్రసాదమును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలో ప్రజలు పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## గణనాధుని మండపాల వద్ద కన్నా ప్రత్యేక పూజలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం, సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో వినాయక చవితి సంధర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని మండపాల్లో శాసనసభ్యులు కన్నా లక్ష్మినారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కన్నా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ అధ్యక్షులు గాదె పిచ్చిరెడ్డికి చేనేత నాయకుల సత్కారం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ గాదె పిచ్చి రెడ్డి గారిని తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు అభినందించి ఘనంగా సత్కరించారు... ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో ఉన్న చేనేత సొసైటీలకు గ్రేడ్ 3 సభ్యత్వం ఉందని కనుక సొసైటీలకు జి డి సి సి బ్యాంకు ద్వారా సహకారం అందించాలని పిచ్చి రెడ్డి గారిని కోరారు. ఈ సత్కార కార్యక్రమంలో మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, జిల్లా పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వంగర లక్ష్మయ్య, నందం బాబురావు, పొన్నగంటి చెన్నారావు పాల్గొని అభినందించారు.

## అనధికారిక ప్లాట్లను తక్షణమే రెగ్యులర్ చేసుకోవాలి

**– క్రమబద్ధీకరణ లేకపోతే. రిజిస్ట్రేషన్ నిలిపివేత**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో అనధికారిక లే అవుట్లు, ప్లాట్లు యజమానులు, ప్లాట్ల క్రమబద్దీకరణ పధకం 2020లో రెగ్యులరైజ్ చేయించుకోకపోతే, వాటికి ప్రభుత్వ సేవలను రిజిస్ట్రేషన్ నిలిపివేయుతంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల యజమానులు విధిగా యల్. ఆర్. యస్ నందు క్రమబద్ధీకరించుకోవాలని, లేకుంటే నగర పాలక సంస్థ అందించే మౌలిక సదుపాయాలైన త్రాగు నీటి సరఫరా, బిల్డింగ్ ప్లాన్ల మంజూరు, భూగర్భ డ్రైన్లు, స్ట్రీట్ లైటింగ్, విద్యుత్ సరఫరా తదితర సేవలు నిలుపుదల చేయుట జరుగుతుందన్నారు. అంతేకాక లే అవుట్ల రిజిస్ట్రేషన్ చేయని భూములను, నిషేదిత భూముల జాబితాలో చేర్చి, రిజిస్ట్రేషన్లు కూడా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సదరు ప్లాట్లలో అనుమతులు లేని నిర్మాణాలు చేసియున్న యెడల అపరాధరుసుముతో పాటు నిర్మాణాలు తొలగించుటకు చర్యలుంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరు యల్. ఆర్. యస్ క్రింద అక్టోబర్ 24 లోపు భూములను క్రమబద్ధీకరించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**

కాకుమాను మండలంలోని బోడిపాలెం గ్రామములో శ్రీ కృష్ణా సెంటర్ తెలుగు యువత వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న స్వర్గీయ శ్రీ అన్న నంద మూరి తారక రామారావు గారి విగ్రహ నిర్మాణానికి నేడు భూమి పూజ (శంఖుస్థాపన) చేశారు. ఈ కార్యక్రమములో గ్రామస్థులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాస్టర్ సుబ్రహ్మణ్యం మరణం తీరని లోటు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మంచికి మారు పేరు తన జీవితాంతం ప్రభు కోసం అంకితం చేసిన చిలువూరి సుబ్రహ్మణ్యం మరణం తీరనిలోటని బిషప్ కత్తెర సుధీర్ కుమార్ పేర్కొన్నారు. తెనాలి లోని మల్లెపాడు గ్రామంలో శనివారం జరిగిన ఆదరణ కూడికలో బిషప్ సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం తన జీవిత కాలంలో ఎంతవరకు ఆదర్శంగా నిలిచి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఇంతమంది ప్రజలు దేవుని సేవకులు ఆయన కోసం వచ్చారంటే ఆయన జీవితంలో ప్రజలతో మెదిగిన విధానమేనని అన్నారు. సమావేశానికి పాస్టర్ చిలుకూరి నతానీయేలు అధ్యక్షత వహించారు. అదేవిధంగా సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యుడు అన్నాబత్తుని శివకుమార్, మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగుదేశం నాయకుడు సుద్ధపల్లి నాగరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మానుకొండ శివప్రసాద్, అక్కిదాసు కిరణ్ కుమార్, జై భీమ్ ఫెడరేషన్ అధ్యక్షులు కటెవరపు దేవయ్య, ఉన్నం ఎ హెజ్కెల్, కౌన్సిలర్ దుబాయ్ బాబు, దైవ సేవకులు భాను ప్రసాద్, భాగ్యరాజ్, కిషోర్, మాజీ ఎంపిటిసి పినపాటి సురేష్ బాబు ఇంకా పలువురు పాల్గొన్నారు.

## శిరిగిరిపాడు వినాయకుని మండపం వద్ద అన్నదానం

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామంలో గణేశ్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. పంచాయతీ ఆఫీస్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయని, గ్రామస్థులు ఐక్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలతో కలసి భోజనాన్ని పంచుకుని, వారితో స్నేహపూర్వకంగా మెలిగిన శివారెడ్డి, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## వెనిగళ్ళ నాగేశ్వరమ్మ సంస్మరణ సభ





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు. వెనిగళ్ళ సత్యనారాయణ సతీమణి నాగేశ్వరమ్మ, సంస్మరణ సభ దుగ్గిరాల మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగింది. ఆమె చిత్రపటానికి పలువురు రాజకీయ నాయకులు బంధువులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై పూలమాలలువేసి నివాళులర్పించారు . ఆమె కుమారుడు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాదను పలువురు పరామర్శించి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి ,పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,, టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి ,ఎంపీపీ షేక్. జబీన్ , చైర్మన్ ఉన్న ఝాన్సీ, మాజీ యార్డ్ చైర్మన్లు కొండూరు ముత్తయ్య, కేసంనేని శ్రీధర్ ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్,సొసైటీ చైర్మన్. పా టిబండ్ల హరి ప్రసాద్ వాసిరెడ్డి శ్రీనివాసరావు గూడూరు వెంకటరావు, పొన్నం సాంబశివరావు, పరుచూరి, సుబ్రహ్మణ్యం ,పి. సాయికృష్ణ , యేళ్ల జయలక్ష్మి, డిసి చైర్మన్ జి. అనిల్ కుమార్, పసుపులేటి శ్రీనివాసరావు, నందిపాటి జోగారావు,ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మహాసభకు తరలి వెళ్లిన దుగ్గిరాల బిజెపి కార్యకర్తలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్లో శనివారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ఫూర్తి మహాసభకు చుండూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో. దుగ్గిరాల నుంచి భారీఎత్తున విముక్త జాతులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, కొంగర జోగేంద్ర ప్రసాద్, బిజెపి అధ్యక్షులు అడపా వెంకటరావు, తాడిబోయిన శ్రీధర్ ,కే. మోహన్ రావు, ఎన్ . సత్యనారాయణ, శ్రీనివాసరావు, మహిళా కార్యకర్తలు ,తదితరులు, తరలి వెళ్లారు.

## ముటుకూరులో ఘనంగా వినాయకుని నిమజ్జనం

**దుర్గి మేజర్ న్యూస్ :**



పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివపార్వతీ సమేత వినాయకుని విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. వీధులంతా గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో మార్మోగగా, డప్పుల వాయిద్యాలు, కొలాటాలు, నృత్యాలతో ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించిన మండపాలు గ్రామాన్ని మరింత పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు కూడా శోభాయాత్రలో విశేషంగా పాల్గొన్నారు.

UGC NET
APPSC/ TSPSC DL,JL
Exams Special

# తెలుగు మాండలిక విజ్ఞానం

## సాధన ప్రశ్నలు

**1. క్రిందివాటిని జతపర్చండి**

1. పూర్వమండలం — అ. ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు - కృష్ణా జిల్లాలు
2. దక్షిణమండలం — ఆ. కళింగదేశం, శ్రీకాకుళం, విశాఖపట్నం - విజయనగరం
3. ఉత్తరమండలం — ఇ. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు
4. మధ్యమండలం — ఈ. తెలంగాణ, మహబూబ్ నగర్

1) 1-ఆ, 2-ఇ, 3-అ, 4-ఈ
2) 1-ఆ, 2-ఈ, 3-ఇ, 4-అ
3) 1-ఆ, 2-ఇ, 3-ఈ, 4-అ
4) 1-ఆ, 2-ఈ, 3-అ, 4-ఇ

**2. జీవద్భాషకు మార్పు సహజం. ఈ మార్పు వల్ల భాషలో ఇవి ఏర్పడతాయి**

1. బహురూపత  2. ఏకరూపత
3. వైవిధ్యం  4. దీర్ఘ సమాసాలు
1) 1, 2  2) 1, 3
3) 1, 4  4) 2, 3

**3. "చెమ్చా, లైటుగొట్టడం" అనే పదాలు ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఎక్కువగా వాడుతుంటారు**

1) కళింగ దేశం  2) రాయలసీమ
3) గోదావరి ప్రాంతం  4) తెలంగాణ

**4. క్రిందివాటిలో అసత్యప్రవచనంను గుర్తించండి.**

1) దుబ్బనేల అనే పదం తెలంగాణ మాండలిక పదం
2) దుబ్బనేలనే రాయలసీమలో తువ్వనేల అంటారు
3) దుబ్బనేలను మధ్యమండలంలో కూడా తువ్వనేల అంటారు
4) మోట ను కళింగ మండలంలో 'కపిల' అంటారు

**5. 'తూము' ను ఏ మండలంలో 'మదుం' అంటారు**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**6. నాగలిని 'మడక' అని ఏ మండలంలో అంటారు**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**7. మేడిని 'పాలె' అని ఏ మండలంలో అంటారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**8. కర్రును 'నక్కు' అని ఏ మండలంలో అంటారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**9. మేడిని 'మేడితోక' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**


1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**10. క్రిందివాటిలో సరైనవాక్యాన్ని గుర్తించండి**

1) ఏటికర్ర అనునది పూర్వ మాండలిక వ్యవహారం కాగా మధ్య మండలంలో దీన్ని ఏడికర్ర అంటారు
2) ఉత్తరమండలంలో ఏటికర్రను ఏటికోల అనికూడా వ్యవహరిస్తారు.
3) ఏటికర్రను దక్షిణ మండలంలో నగ/నాగ అంటారు.
4) పైవన్నీ సరైనవే

**11. గోంగూరను 'గోగాకు' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం




**12. గోంగూరను 'పుంటికూర' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**13. పేడను 'పెండ' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**14. చక్రంను 'గిర్ర' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**15. చక్రంను 'ఉండ' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**16. సొరకాయను 'ఆనపకాయ' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**17. రాగిని "తమిదే" అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) 2 , 3

**18. రాగిని 'చోలు' అని ఏ మండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**19. చక్రంను 'ఉండ' అని ఏమండలంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**20. సజ్జలు ను 'గంటె' అని ఏ మాండలికంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**21. వ్యవసాయంలో కలుపుమొక్కలను 'గాబు' అని ఏ మాండలికంలో వ్యవహరిస్తారు?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**22. 'తుకం' అన్న మాండలిక పదానికున్న అర్థం ఏమిటి?**

1) ఆకు  2) నారు
3) పైరు  4) కలుపు

**23. 'తొగరుపప్పు' అనగా**

1) మినప పప్పు  2) కంది పప్పు
3) పెసర పప్పు  4) చనగ పప్పు

**24. 'తుకం' అనునది ఏ మాండలికపదం?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**25. 'బుగత' అనే పదం ఈ మాండలిక పదం?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**26. భాషా వ్యవహారాల్లో తక్కువస్థాయిలో ఉన్నవారి మాండలిక భాష?**

1) పూర్వమాండలికం
2) న్యూన ప్రామాణిక మాండలికం
3) వర్గ మాండలికం
4) శిష్ట వ్యవహార మాండలికం

**27. వృత్తిపదకోశాలకు సంపాదకత్వం వహించినవారు ఎవరు?**

1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) పోరంకి దక్షిణామూర్తి
3) లంకసాని చక్రధరరావు
4) చిలుకూరి నారాయణరావు

**28. మాండలికాలు ఏర్పడదానికి కారణం?**

1) ప్రజలమధ్య వ్యవహారం సన్నగిల్లడం
2) రాజకీయ సరిహద్దులు వల్ల
3) నైసర్గిక సీమలు వల్ల
4) పైవన్నీ సరైనవే

**29. ప్రాచీన కవులు రాసిన రచనల్లో వచ్చిన మాటలకు అర్థ నిరూపణకు సాధన మార్గం**

1) సాహిత్య అధ్యయనం
2) మాండలిక పద పరిశోధన
3) పుస్తక సేకరణ
4) సాహిత్య శోధన

**30. ఒక్కొక్క వ్యక్తికుండే ప్రత్యేకమైన భాషోచ్చారణకు గల పేరు?**

1) వర్గ మాండలికం
2) కుల మాండలికం
3) వైయుక్తిక మాండలికం
4) శిష్ట మాండలికం

**31. ఉగ్గాని, బేడ, బీగం వంటి పదాలు ఈ భాష నుండి వచ్చాయి**

1) హిందీ  2) ఉర్దూ
3) కన్నడ  4) ప్రాకృతం

**32. కన్నడ భాషా ప్రభావం గల మాండలికం**

1) పూర్వమాండలికం  2) దక్షిణ మాండలికం
3) ఉత్తర మాండలికం  4) మధ్య మాండలికం

**33. కళింగాంధ్ర భాషామాండలికంపై అధికప్రభావం గల భాష**

1) ఉర్దూ  2) ఒరియా
3) మరాఠీ  4) కన్నడం

**34. అల్లక్కడ, ఇల్లిక్కడ వంటి పదాలు కనిపించే మండలం ఏది?**

1) మధ్య మండలం
2) పూర్వ మండలం  3) ఉత్తర మండలం
4) దక్షిణ మండలం

**35. వచ్చాడు, ఇచ్చాడు, కొట్టాడు వంటి పదాలు కనబడే మాండలికం ఏది?**

1) పూర్వమండలం  2) మధ్య మండలం
3) ఉత్తర మండలం  4) దక్షిణ మండలం

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1)3 | 2)2 | 3)4 | 4)4 | 5)1 |
| 6)4 | 7)3 | 8)1 | 9)4 | 10)4 |
| 11)4 | 12)3 | 13)3 | 14)3 | 15)1 |
| 16)1 | 17)4 | 18)1 | 19)1 | 20)1 |
| 21)1 | 22)2 | 23)2 | 24)4 | 25)1 |
| 26)2 | 27)1 | | | |
| 28)4 | 29)2 | | | |
| 30)3 | 31)3 | | | |
| 32)2 | 33)2 | | | |
| 34)2 | 35)2 | | | |



సుమన్ సేపాన, M.A,B.Ed
విషయ నిపుణులు

### సామాన్య భాషావిజ్ఞానం: సిలబస్: (UGC NET)

- భాష: స్వభావం, ఉత్పత్తి వాదాలు, భాషా శాస్త్రం దాని వికాసం, ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో భాషా విషయక కృషి, భాషాశాస్త్ర వివిధ అధ్యయన పద్ధతులు
- భాషల వర్గీకరణ: భౌగోళిక, జన్యాత్మక, రూపాశ్రిత వర్గీకరణలు-ప్రపంచ భాషలలో ముఖ్య కుటుంబాలు.
- ధ్వని విజ్ఞానం: అధ్యాయన విధానాలు-ఉచ్చారణ, శ్రవణ, ధ్వని తరంగాలు, ఉచ్చారణావయవాలు-భాషా ధ్వనుల వర్గీకరణ-ధ్వన్యాత్మక లిపి-అంతర్జాతీయ ధ్వని శాస్త్రజ్ఞుల సంఘం వారి లిపి (IPA)
- వర్ణవిజ్ఞానం: ధ్వని-వర్ణభేదం, వర్ణ నిర్ణయ విధానం-వర్ణ నిర్వచనం-ఉచ్చారణ విధానం-స్థానకరణ ప్రయత్నాలు.
- పదాంశ విజ్ఞానం: పదనిర్మాణం-పదం, పదాంశం, సపదాంశం వీటి నిర్వచనాలు, భేదాలు, వాటిని గుర్తించే విధానం, పరిసరానుగుణంగా అర్థకాలలో కలిగే మార్పులు-వివిధ అర్థకాలు
- వాక్య విజ్ఞానం: వాక్యనిర్మాణం, పద నిర్మాణ-వాక్యనిర్మాణాల సంబంధం, వాటి పరిధి, వాక్యనిర్మాణ రీతులు-ఆధునిక వాక్యనిర్మాణాలు-భేదాలు.
- ధ్వని పరిణామం: ధ్వని పరిణామం-కారణాలు, రీతులు, ధ్వని సూత్రాలు-పరిమితులు.
- అర్థపరిణామం: కారణాలు, రీతులు.
- తులనాత్మక అధ్యయనం: భాషల తులనాత్మక పద్ధతి-మూలభాషా పునర్నిర్మాణం, తులనాత్మక అధ్యాయ నానికి దోహదడం చేసే అంశాలు, పరిధి-అంతరంగిక పునర్నిర్మాణం.
- ప్రాతిదేయ విజ్ఞానం: భాషల ఆదాన ప్రదానాల ప్రక్రియ-ఆదాన ప్రదాన రీతులు-కారణాలు-భౌగోళిక సాంస్కృతిక సాన్నిహిత్య కారణాలు.
- మాండలిక విజ్ఞానం: మాండలికం అంటే ఏమిటి?, మాండలికాలు ఏర్పడటానికి హేతువులు, పరిధులు,

# అన్న క్యాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలి

**– అక్షయపాత్ర సిబ్బందికి ఆదేశం**




**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటిస్తూ, ఆహారం నిర్దేశిత సమయపాలన పాటిస్తూ అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆర్టీఓ కార్యాలయం దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లకు ప్రతిరోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నోడల్ అధికారులు తమకు కేటాయించిన క్యాంటీన్లల్లో మౌలిక వసతులు, ఆహార సరఫరాలను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందేలా ఇండెంట్ ఉండాలన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# నియోజకవర్గ ఆడపడుచులకు కృతజ్ఞతలు

**– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల మేజర్ న్యూస్ :** " సూపర్ సిక్స్ – సూపర్ హిట్ " కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల కేంద్రంలో నిర్వహించిన "స్త్రీ శక్తి పథకాల అమలు విజయోత్సవ సభ " ను జయప్రదం చేసిన మాచర్ల నియోజకవర్గ మహిళలందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక చేయూత కోసం తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి బృహత్తర పథకాలను తీసుకొచ్చి, మహిళల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మహిళా లోకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. విజయోత్సవ సభకు మండలాలు గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి, భాగస్వాములైన మహిళలకు, స్వచ్ఛంద సేవ సంఘాల ఆడపడుచులకు, కూటమి పార్టీల మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్లాస్ మేట్ రిటైర్మెంట్ ఫంక్షన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ వైద్య విద్యా సంస్థల్లో ఒకటైన గుంటూరు మెడికల్ కాలేజ్ (జిఎంసి) లో శనివారం డాక్టర్ చదలవాడ అరవింద బాబు క్లాస్ మేట్ రిటైర్మెంట్ ఫంక్షన్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన క్లాస్మేట్ రిటైర్మెంట్ ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యేలకు సహచర పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును సన్మానించారు. గుంటూరు మెడికల్ కాలేజ్ 1946లో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాచీన వైద్య సంస్థల్లో ఒకటి, డాక్టర్. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధంగా ఉంది. ఇక్కడ ఎంబీబీఎస్, పీజీ మరియు సూపర్ స్పెషాలిటీ కోర్సులు అందించబడుతున్నాయి. ఈ రిటైర్మెంట్ ఫంక్షన్ వైద్య రంగంలోని సహకారం మరియు స్నేహాలను ప్రతిబింబిస్తూ రాజకీయ–వైద్య నాయకుల మధ్య సంబంధాలను హైలైట్ చేసింది.

# ఘనంగా గణేష్ నిమజ్జన మహోత్సవం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి సాయి రెసిడెన్సి అపార్ట్మెంట్ వద్ద అపార్ట్మెంట్ గణేష్ భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి గణనాథుని నిమజ్జన మహోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఉత్సవానికి టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, విగ్రహ దాత అన్నే నందకిషోర్ గుమ్మడికాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు. మేల తాళాలు, తనక తప్పెట్ల మధ్య స్వామి వారి ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఊరేగింపులో మహిళా భక్తులు స్వామివారి ఉత్సవ ఎదుట బిందెలతో నీరు వారపోసి, టెంకాయలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. స్వామివారి లడ్డు బహిరంగ వేలంపాటలో విగ్రహదాత అన్నే నందకిషోర్, శ్రీలక్ష్మి దంపతులు 3,116 లకు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. గ్రామంలో పలు వీధులలో ఊరేగింపు నిర్వహించి, అనంతరం గ్రామంలోని రేవేంద్రపాడు వంతెన వద్ద బకింగ్ హామ్ కాలువలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం ప్రతినిధులు ఇడ్పుగంటి శ్రీనివాసరావు, చల్లపల్లి కిరణ్, నెమలిపురి రామకృష్ణ, యేళ్ల మల్లయ్య, గడ్డిపాటి సాంబశివరావు, అన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




# జి.ఎస్.ఆర్.టి క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో 3వ గణపతి మహోత్సవములు



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** గుంటూరు వల్లూరివారి తోట 6 లైన్ లోని జి. ఎస్. ఆర్ .టి క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో 3వ గణపతి ఉత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ, ఉట్టి కొట్టే కార్యక్రమం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవంలో భాగంగా ఆదివారం భారీ ఊరేగింపు కార్యక్రమం మరియు లడ్డు వేలంపాట జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ యూత్ సభ్యులు నిర్వాహకులు , భక్తులు పాల్గొన్నారు.

# గురజాల కోర్టు ఆవరణంలో మహా అన్నదానా కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :**
గురజాల కోర్టు ఆవరణంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. శనివారం నిమర్జనం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోర్టు ఆవరణంలో మొదటి సారిగా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు సెక్రెటరీ కత్తిచలామ రాజు, వైస్ ప్రెసిడెంట్ చీతిరాల కోటేశ్వరరావు, జాయింట్ 3 సెక్రటరీ దుప్పలపూడి లింగరాజు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవా దులు, సిబ్బంది గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి సబ్ రిజిస్ట్రార్ గా హరికిషన్



**తెనాలి, మేజర్ న్యూస్ :**
తెనాలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారిగా మాదినేని హరికిషన్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. హరికిషన్ గతంలో ఇదే సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో గతంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ఆయన గుంటూరు లో పనిచేస్తూ తెనాలి సబ్ రిజిస్ట్రర్‌గా బదిలీపై వచ్చారు. ఆయనను పలువురు పుర ప్రముఖులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# బార్ లైసెన్సుల జారీకి లాటరీ ప్రారంభం

**– ఎక్సైజ్ సూపర్డెంట్ కే.మణికంఠ**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీ ప్రకారం శనివారం ఉదయం ఓపెన్ కేటగిరి మరియు రిజర్వుడ్ బార్లకు సంబంధించిన లాటరీ ప్రక్రియను ప్రొహిబీషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు .

